క్లుప్తంగా

గ్రూప్‌-4 పరీక్షకు ప్రత్యేక బస్సులు

మిర్యాలగూడ టౌన్‌ : గ్రూప్‌-4 అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు రేపు (శనివారం) ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్‌ తెలిపారు. గురువారం స్థానిక ఆయన చాంబర్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థిని ఎలాంటి ఆటంకం కలుగకుండా ఉండాలన్నారు. ప్రధాన కూడల్లో ఆర్టీసీ సిబ్బందిని అప్రమత్తం చేసి పరీక్ష అభ్యర్థులను సురక్షితంగా కేంద్రాలకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ అవకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హరిబాబుకు నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌

చింతపల్లి : మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామానికి చెందిన హరిబాబు మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్‌ రవీంద్ర కుమార్‌ అన్నారు. గురువారం హరిబాబు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50వేలు ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, కున్‌రెడ్డి సుమతీరెడ్డి, బొడ్డుపల్లి పరమేశ్‌, మణికాంత్‌ రెడ్డి, కిరణ్‌కుమార్‌, భీమయ్య, శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సామరస్యంగా పోటీలు నిర్వహించుకోవాలి

త్రిపురారం : గ్రామల్లో యువత క్రీడా పోటీలను సామరస్యంగా నిర్వహించుకోవాలని బీఆర్‌ఎస్‌ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌ యాదవ్‌ అన్నారు. మండలంలోని దుగ్గెపల్లి గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్‌ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడా పోటీలతో యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ చిలుక స్వప్న జాన్‌ రెడ్డి, అక్కి సతీష్‌, ఆర్పెన బోయిన రవి, గుడుగుంట్ల శ్రీను, గోవింద్‌, అక్కి జగన్‌, గాదె వంశి, పొలగాని శ్రీకాంత్‌, తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి ఉత్సవాలను విజయవంతం చేయాలి

హాలియా : హాలియా షిర్డీ సాయి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గురుపౌర్ణమి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్‌ తేలప్రోలు శేఖర్‌, ప్రధాన కార్యదర్శి బానోతు సక్రునాయక్‌ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని సాయి మందిరంలో ఉత్సవాల కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయల కమిటీ సభ్యులు శివకుమార్‌, జిల్లా రైస్‌ మిల్లర్స్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు యాదగిరి, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు వాసులు, ఆలయ ధర్మకర్త సుబ్బారావు, వేణు, శ్రీనివాస్‌, బాలకృష్ణ, సురేందర్‌, భూపాల్‌రెడ్డి, శంకర్‌, యాద ఈదయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కొండమల్లేపల్లి : హాస్టల్‌ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్వేరో స్టూడెంట్స్‌ యూనియన్‌ ఆధ్వర్యంలో గురువారం ఆర్‌సీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు వింజమూరి శేఖర్‌ మాట్లాడుతూ రెండు రోజులుగా స్వేరో స్టూడెంట్స్‌ యూనియన్‌ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకొని ఈ మేరకు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కొండమల్లేపల్లి సోషల్‌ వెల్ఫేర్‌ రెసిడెన్షియల్‌లో వాడుకోవడానికి నీళ్లు లేక విద్యార్థులు రెండు, మూడు రోజులకు ఒకసారి స్నానం చేస్తున్నారని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



శంకర్‌(ఫైల్‌)

చందంపేట : బైక్‌, కారు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన గురువారం రాత్రి నేరేడుగొమ్ము మండలంలోని గుర్రపుతండా సమీమం లో చోటుచేసుకుంది. ఎస్‌ఐ బి. రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రపుతండా గ్రామానికి చెందిన నున్సునావత్‌ శంకర్‌(18), నున్సునావత్‌ నితిన్‌ కలిసి బైక్‌పై గురువారం రాత్రి పెద్దమునియల్‌ వైపు వెళ్తున్నారు. అదే సమయంలో పెద్దమునియల్‌ నుంచి దేవరకొండ వైపు వెళ్తున్న కారు గుర్రపుతండా వద్ద వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శంకర్‌ అక్కడికక్కడే మృతిచెందగా, నితిన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు గమనించి నితిన్‌ను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

త్యాగ, దాన గుణాలకు ప్రతీక బక్రీద్‌



మిర్యాలగూడ టౌన్‌: ముస్లింలతో మండలి చైర్మన్‌ గుత్తా, ఎమ్మెల్యే భాస్కర్‌రావు



కొండమల్లేపల్లి : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

హాలియా, దేవరకొండ, నాగార్జున సాగర్‌ నియోజకవర్గాల్లో గురువారం ముస్లింలు బక్రీద్‌ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు కుర్బానీ గురించి వివరించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

– సాక్షి, నెట్‌వర్క్‌



దేవరకొండలోని ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు



అడవిదేవులపల్లి ఈద్గావద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



హాలియా : ఇబ్రహీంపేట ఈద్గా వద్ద ..



చింతపల్లి : మాల్‌లో..



త్రిపురారంలో..



తిరుమలగిరి (సాగర్‌)లో..



పెద్దవూరలో ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



డిండి : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

అభివృద్ధిని చూసే బీఆర్‌ఎస్‌లో చేరిక



బీఆర్‌ఎస్‌ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం చేపడుతున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం వేములపల్లి మండలం కామేపల్లి గ్రామ కాంగ్రెస్‌ పార్టీకి చెందిన సీనియర్‌ నాయకుడు కుసుమ రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, గ్రామ యూత్‌ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు 150మంది స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీఆర్‌ఎస్‌ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందన్నారు. పార్టీలో చేరిన వారిలో కుసుమ నర్సిరెడ్డి, పాదూరి దేవేందర్‌రెడ్డి, వాడపల్లి సోమయ్య, తుమ్మల మంగయ్య, తమ్మిశెట్టి నరేష్‌, పురానపు సంతోష్‌, వానరాసి యాదగిరి, రాంబాబు, మహేష శివ, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ వేములపల్లి మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్‌, పీఏసీఎస్‌ చైర్మన్‌ జెర్రిపోతుల రాములుగౌడ్‌, వైస్‌ ఎంపీపీ అమరావతి సైదులు, నాయకులు కట్టా మల్లేష్‌గౌడ్‌, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, గడ్డం రాములమ్మవెంకన్న, పేరాల కృపాకర్‌రావు, అంకెపాక రాజు, వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ రాజగోపాల్‌రావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి



అవంతీపురంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ప్రజా సంఘాల నాయకులు

మిర్యాలగూడ అర్బన్‌ : మండలంలోని అవంతీపురంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు ముడావత్‌ రవినాయక్‌ లు అన్నారు. గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అవంతీపురం గ్రామంలో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. గ్రామంలో అనేక మంది పేదలు సొంత ఇళ్లు లేకుండా పూరి గుడిసెల్లో బతుకులు వెళ్లదీస్తున్నారన్నారు. ప్రతి పేద వాడికి ఇంటి స్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక స్తోమత లేని వారికి రూ.5లక్షలు మున్సిపాలిటీలకు రూ.10లక్షలు ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌తో జూలైన 3న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, పఠాని శ్రీను, పర్వతం, లింగయ్య, సైదులు, కోటయ్య, వెంకన్న, రవి, రాములు పాల్గొన్నారు.

హత్య కేసులో పోలీసుల ముమ్మర దర్యాప్తు

దేవరకొండ : పట్టణంలో సోమవారం రాత్రి చోటు చేసుకున్న స్టాంప్‌ వెండర్‌ పులిజాల రఘురాములు(36) హత్య కేసుపై దేవరకొండ పోలీసులు రెండు రోజులుగా దర్యాప్తును ముమ్మరం చేశారు. రఘురాములు హత్యకు గల కారణాలు, హత్యకు దారి తీసిన పరిస్థితులు వంటి అంశాలను వారు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. దేవరకొండ డీఎస్పీ నేతృత్వంలో ఇప్పటికే మృతుడి కాల్‌ డేటా ఆధారంగా నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని అన్ని కోణాల్లో విచారణ చేపట్టినట్లు విశ్వసనీయ సమాచారం. గురువారం మృతుడి భార్యను సైతం పోలీసులు విచారణకు పిలిచినట్లు తెలుస్తుంది. హత్యకు దారి తీసిన పరిస్థితులతో పాటు ఈ ఘటనలో ఎంత మంది పాత్ర ఉందన్న కోణంలోనూ పోలీసులు విచారణ చేపట్టారు. ఇదిలా ఉంటే రఘురాములును ఎలా హత్య చేశారు, హత్యకు ఏం ఉపయోగించారన్న వివరాలు విచారణలో తెలియాల్సి ఉంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి



కేటీఆర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న పాండురంగారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్‌): రాష్ట్ర మున్సిపల్‌ శాఖ మంత్రి, బీఆర్‌ఎస్‌ పార్టీ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కేటీఆర్‌ను బుసిరెడ్డి ఫౌండేషన్‌ చైర్మన్‌ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గురువారం హైదరాబాద్‌లో కలిశారు. కొంత కాలంగా నియోజకవర్గంలో బుసిరెడ్డి ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలను కేటీఆర్‌కు వివరించగా ఆయన ప్రశంసించినట్లు ఆయన తెలిపారు. సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడినట్లు తెలిపారు.

సాయిచంద్‌ మృతి బాధాకరం



నిడమనూరు : సాయి చంద్‌ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

నిడమనూరు : మండలంలోని ఏర్పబెల్లిలో బీఆర్‌ఎస్‌ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్‌ చైర్మన్‌ సాయి చంద్‌ చిత్రపటానికి పూలమాల వేసి గురువారం నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు తాటి సత్యపాల్‌, రామలింగయ్య, పెద్ద మామ మధు, ముడి సంపత్‌, ఉపేందర్‌, నాగరాజు, జానయ్య, పల్లయ్య, ఉన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్‌ విగ్రహం వద్ద గాయకుడు సాయిచంద్‌ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు ఆరెకంటి మురళీ, దండేకటికార్‌ ప్రసాద్‌, వందనపు ఆంజనేయులు, రమేశ్‌, ఎర్ర వెంకటయ్య, యాదగిరి, రవిచంద్ర పాల్గొన్నారు.

చందంపేట : తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ గాయకుడు, తెలంగాణ గిడ్డంగుల సంస్థ చైర్మన్‌ సాయిచంద్‌ మృతి పట్ల బీఆర్‌ఎస్‌ పార్టి నాయకులు గురువారం సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా చందంపేటలో సాయిచంద్‌ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ కవితగిరి, శివ, శ్రీశైలం, శ్యామల్‌రావు, సురేష్‌, సోను, ఇర్ఫాన్‌ ఉన్నారు.

హాలియా : తెలంగాణ మలిదశ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్‌ చైర్మన్‌ సాయిచంద్‌ అకాల మృతి పట్ల గురువారం బీఆర్‌ఎస్‌ హాలియా పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గాయకుడు సాయిచంద్‌ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు డేవిడ్‌ రాజు, సురభి రాంబాబు, సతీష్‌రెడ్డి, సైదులు, సైదాచారి, షేక్‌ అన్వర్‌, సైదులు, లింగాల నగేష్‌, గార్లపాటి యల్లయ్య, దుండిగల శ్రీనివాస్‌, కాట్నం నాగరాజు, సాయి, గడ్డం సోము, ఆర్య కొయ్యల ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



తిరుమలగిరి (సాగర్‌) : శంకర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి



త్రిపురారంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సర్పంచ్‌ శ్రీనివాస్‌ రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్‌): మండలంలోని బోయగూడెం గ్రామానికి చెందిన నెమలి శంకర్‌ రెడ్డి గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి వారి నివాసానికి వెళ్లి ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట సర్పంచ్‌ నెమలి సునితకృష్టారెడ్డి, మాజీ ఎంపీపీ పెద్దిరాజు, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి,సాయిరాం రెడ్డి, మల్లారెడ్డి, రాంరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన మద్దూరి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో గురువారం త్రిపురారం సర్పంచ్‌ అనుముల శ్రీనివాస్‌ రెడ్డి మృతురాలు లక్ష్మమ్మ ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో బైరం కృష్ణ, యాదయ్య, శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

అంజికి నివాళి

మండలంలోని కంపాసాగర్‌ గ్రామ పంచాయతీ పరిధిలోని కోమటి గూడెం గ్రామానికి చెందిన అనుముల అంజి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. దీంతో సమాచారం తెలుసుకున్న బీఆర్‌ఎస్‌ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌ యాదవ్‌ మృతుడు అంజి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సైదులు, రాజ శేఖర్‌ యాదవ్‌, కోటేష్‌, శివ, తిరుపతయ్య, సైదులు, పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్‌ : ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరిగి గాయపడిన మాజీ మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ మగ్దూం పాషను గురువారం పట్టణంలోని శ్రీనివాస ఆర్థోపెడిక్‌ ఆస్పత్రిలో తెలంగాణ శాసన మండలి చైర్మన్‌ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావులు పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవడంతో పాటు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌ను ఆదేశించారు. వారి వెంట రైతు బంధు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్‌ సలీం, నాయకులు సైదులు బాబు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు

మిర్యాలగూడ టౌన్‌: పట్టణంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా గురువారం శివాలయాలు, దేవాలయాలు, శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయాలకు భక్తుల తాకిడి మరింత పెరిగింది.శివాలయం, రామాలయం, ఆంజనేయస్వామి, వినాయకుడి, శ్రీకనకదుర్గ అమ్మవారు. వాసవి కన్యకాపరమేశ్వరీ, శ్రీచెన్నకేశ్వరస్వామి తదితర దేవాలయాల్లో తొలి ఏకాదశ పర్వినం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదే విధంగా మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌ సమీపంలో గల సాయిదత్త శ్రమంలో సామూహిక శ్రీసాయి సత్యవ్రతాలను నిర్వహించారు. అలాగే దామరచర్ల మండల వాడపల్లి ఆలయాలకు భక్తుల తాకిడి పెరిగింది. వాడపల్లిలోని కృష్ణా-మూసినదుల సంఘం కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి సంగమంలో కుటుంబ సమేతంగా తరలివచ్చి పుణ్య స్నానాలను ఆచరించారు. అనంతరం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలను నిర్వహించి శ్రీఆగస్త్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

హాలియా : తొలి ఏకాదశి పర్వదినాన్ని హాలియా మున్సిపాలిటీ పట్టణంతో పాటు అనుముల మండల వ్యాప్తంగా ప్రజలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణం, మండలంలోని పలు దేవాలయాలు భక్తులతో సందడిగా మారి ఆధ్యాత్మిక కళను సంతరించుకున్నాయి. హరిహర నాధుడుడికి ఎంతో పవిత్రమైన తొలి ఏకాదశి కావడంతో ప్రధానంగా శివాల యాలు భక్తులతో కిటకిటలాడాయి.

దేవరకొండ : తొలి ఏకాదశి పర్వదిన వేడుకలను గురువారం దేవరకొండలో ఘనంగా జరుపుకున్నారు. వేకువజాము నుండే ఆయా దేవాలయాలకు భక్తులు పోటెత్తారు.పట్టణంలోని ఆయా దేవాలయాలను ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా అంకరించారు. భక్తులు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని ఖిల్లాకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

కొండమల్లేపల్లి : తొలి ఏకాదశి పర్వదినాన్ని గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కొండమల్లేపల్లిలోని స్థానిక చౌరస్తా వద్ద శ్రీ సీతారామచంద్ర మౌళీశ్వరస్వామి దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా సత్యనారాయణస్వామి వ్రతంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారి గణపతి శర్మ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్‌: వాడపల్లి శ్రీఅగస్త్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

అడవిదేవుపల్లి : తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా గురువారం మండల కేంద్రం సమీపంలో గల కృష్ణానది ఒడ్డున ఉన్న బౌద్దమ గుళ్లల్లో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముందుగా మహిళలు కుటుంబ సమేతంగా వచ్చి పుణ్యస్నానాలను ఆచరించి పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రఘురామయ్యశర్మ, అనంత కృష్ణశర్మలతో పాటు భక్తులు పాల్గొన్నారు.

చందంపేట : తొలి ఏకాదశి పర్వదినాన్ని ప్రజలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తొలి ఏకాదశి సందర్భంగా మండలంలోని దేవరచర్ల గుట్టపై ఉన్న మునిస్వామి ఆలయం భక్తజన సందోహంగా మారింది. మండలం నుంచే కాకుండా వేర్వేరు జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శివలింగాన్ని దర్శించుకొని అభిషేకాలు నిర్వహించారు. కాగా భక్తులకు హేమా సాకార్‌ చారిటబుల్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో తాగునీటి వసతి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్‌ ట్రస్ట్‌ సభ్యులు హేమ్లాలాల్‌ నాయక్‌, లక్ష్మానాయక్‌, భజరంగ్‌, స్వామి, ప్రతాప్‌, గోపాల్‌, దాస్‌, నెహ్రూనాయక్‌, ఆంజనేయులు, బాబులాల్‌, నర్సయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

డిండి : మండలంలో తొలి ఏకాదశి వేడుకలు భక్తులు గురువారం వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయం, గంగమ్మ ఆలయాల్లో శివుడికి ప్రత్యేక పూజలు చేసి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కేశవులు, కాశన్న, శ్రీను వాసులు, కృష్ణ, లక్ష్మణ్‌, వెంకటేష్‌, శ్రీనివాస్‌గౌడ్‌, ఈశ్వరయ్య, మల్లేష్‌, లింగమయ్య, ప్రేమ్‌కుమార్‌, తిరుపతయ్య, పద్మ, రాధిక, శ్రీలత, కుమారి, సంధ్య, అమృత పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

నాగార్జునసాగర్‌ : తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం సాగర్‌ తీరంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కృష్ణాతీరంలో భక్తులు అభ్యంగనస్నానాలు చేసి కృష్ణమ్మకు పసుపు, కుంకుమలు వాయినమిచ్చారు. ఈ పర్వదినాన నదిలో అభ్యంగన స్నానమాచరించి ఆలయాల్లో పూజలు చేస్తే పుణ్యఫలం వస్తుందని భక్తుల నమ్మకం. దీంతో భక్తులు కృష్ణానది, సాగర్‌ జలాశయంలో అభ్యంగన స్నానాలు ఆచరించారు. కృష్ణవేణికి పసుపు, కుంకుమలొనర్చి పూజలు చేశారు.జలాశయం తీరంలోని కాత్యాయిని సమేత శ్రీఏలే శ్వర మల్లిఖార్జునస్వామి దేవాలయంలో యువతీయువకులు వృద్ధులు పూజలొనర్చారు. రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేకంగా భక్తులు సామూహిక వ్రతాలు నిర్వహించారు. పైలాన్‌లోని రామాలయం,సాయి ఆలయం, మల్లిఖార్జునస్వామి ఆలయంలోభక్తులు పూజలు చేశారు.



నాగార్జున సాగర్‌: సత్యనారాయణస్వామి ఆలయంలో సామూహిక వ్రతాలు చేస్తున్న భక్తులు

సాయి మందిరంలో..

చింతపల్లి : మండల కేంద్రంలోని శ్రీ సాయినాథుడి దేవాలయం గురువారం తొలి ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. సాయినాథుడిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో క్యూ లైన్లో గంటల తరబడి వేచి చూశారు. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉదయం నుంచి రాత్రి వరకు సాయినాథుడి దేవాలయంలో ప్రత్యేక పూజా, సాంస్కృతి కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిధిలోని వెంకటంపేట శివాలయం, నెల్వలపల్లి మల్లిఖార్జునస్వామి దేవాలయం, మాల్‌ వేణుగోపాలస్వామి దేవాలయం, చింతపల్లి రాజరాజేశ్వరస్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది.

మాడుగులపల్లి : తొలి ఏకాదశి వేడుకలు మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. శివాలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది. పండుగ నేపథ్యంలో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. కార్యక్రమంలో గ్రామస్తులు, ఆలయాల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



హాలియా : శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో..



చందంపేట : మునిస్వామి ఆలయం వద్ద..



చింతపల్లి : సాయిబాబా దేవాలయంలో బారులుదీరిన భక్తులు